సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 30, డిసెంబర్ 2023 పేజీలు - 8

# ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మునగాల, మేజర్‌న్యూస్ : మండలంలోని ఆకుపాములలో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. దరఖాస్తుల స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తహ సిల్దార్, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# అభయ హస్తంలో సందేహాలెన్నో....?

### బ్యాంకు ఎకౌంటు ఆప్షన్ లేదు......!

### దరఖాస్తుల కొరత

### సందేహాలను నివృత్తి చేయడంలో అధికారుల వైఫల్యం



**నల్లగొండ జిల్లా బ్యూరో**

ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ గురువారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా స్థాయి అధికారులు ,ప్రజా ప్రతనిధులు ఈ కార్యక్రామన్ని అట్టహాసంగా ప్రార ంభించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు , రైతు భరోసా, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. తొలి రోజున ప్రజా పాలన కార్యక్రమానికి జనం పోటెత్తారు. కేంద్రాల వద్ద క్యూ కట్టినప్పటికి ఆదిలోనే దరఖాస్తుల కొరత ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ప్రజా పాలన దరఖాస్తులు లేక పోవడంతో జీరాక్స్ సెంటర్లలలో డబ్బులకు కొనుగోలు చేస్తున్నారు. ఒక్క మొదటి రోజున మాత్రమే ప్రభుత్వం ముద్రించిన దరఖాస్తులు ఇవ్వగా రెండో రోజు దరఖాస్తు ఫారాలు లేవని అధికారులు చేతులెత్తేసారు. మరో వైపు పథకాలకు ఆధార్, రేషన్ కార్డులను ప్రమాణికంగా తీసుకోవడం వాటి పై ఉన్న చిరునామా ప్రస్తుతం ఉంటున్న చిరునామా వేరుగా ఉండడంతో అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం లభించడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక పలువురు లబ్దిదారుల ఇంటికి వెనుదిరిగి వెళ్లి పోతున్నారు. ఈ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో ఇస్తున్న దరఖాస్తులకు సంబంధించి ప్రజలు అనేక సందేహాలున్నా ప్రభుత్వం వైపు నుంచి స్పష్టత కలిగిన సమాధనం రావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దరఖాస్తులో బ్యాంకు ఖాతా నెంబర్ ఆప్షన్ లేకపోవడంతో గృహలక్ష్మి, రైతు భరోసా వంటి పథకాల అమలు ఎట్లా అవుతామని లబ్దిదారులు పేర్కొంటున్నారు. అభయహస్తం దరఖాస్తు ఫారం లో బ్యాంకు అకౌంటు నంబరు నమోదుకు అవకాశం లేదని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మహిళలకు ప్రతినెల రూపాయల 2500 సాయం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల సాయం కింద అర్హులకు ఆ మొత్తాని బ్యాంకులలో నగదు బదిలీ పద్ధతిలో జమ చేయాల్సిసి ఉంటుంది అలాంటప్పుడు దరఖాస్తులో అకౌంటు నంబర్ కాలం లేకపోవడంతో ప్రజలంతా విస్మయం వ్యక్తం చేసున్నారు. ఈ హామీలను ఏవిధంగా అమలు చేస్తారని పలు ప్రాంతాలలో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. సమాధానాలు చెప్పలేక అధికారులు కూడా చేతులెత్తేశారు. అదే విధంగా ఒక్క ఇంట్లో ఎంతమంది మహిళలు ఉన్నా అందరికి మహాలక్ష్మి కింద 2500 రూపాయలు ఇస్తారా? లేక ఒక్కరికే ఇస్తారా? అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డుల్లో తల్లీ కూతుళ్ళ పేర్లు ఉండి, కూతురు పెళ్లి అయిపోతే అత్తగారింటి వద్ద మహాలక్ష్మి డబ్బులు జమ చేస్తారా?లేక తల్లిగారింటి వద్ద దరఖాస్తు చేసుకోవాలా? అన్న ప్రశ్నలు వినిసిస్తున్నాయి. అదే విధంగా కౌలు రైతు కాలం సంబంధించి సాగు చేస్తున్న సర్వే నెంబరుతోపాటు పాస్ పుస్తకం వివరాలు కూడా దరఖాస్తులో ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆ భూమి యజమానితో అధికారిక ఒప్పందం లేకుంటే సదరు వివరాలను ఏ విధంగా నమోదు చేయాలని పలువురు కౌలు రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సిలిండర్ల రాయితీ కూడా స్పష్టత లేదు. ఎన్ని సిలిండర్లకు రాయితీ ఇస్తారని చెప్పకుండ ఏటా ఎన్ని సిలిండర్లు వాడుతున్నారని దరఖాస్తు ఫారంలో ప్రశ్న అడుగుత్నారు. దీంతో ఎన్ని సిలిండర్లు వాడితే అన్నింటికీ రాయితీ ఇస్తారా ? లేక కొన్ని సిలిండర్లకే రాయితీ ఇస్తారా? అనేది ప్రకటించలేదు. 200యూనిట్ల వరకు ఉచిత విద్యత్ ఇచ్చే అంశంపై కూడా ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్నాయి. అద్దె ఇండ్లలోఉండే వారికి తమ పేరుతో కనెక్షన్ ఉండదు మరి యజమానికి ఉచిత విత్యుత్ వస్తుందా? లేక కిరాయికి ఉండే వారికి వర్తిస్తుందా? అన్న ప్రశ్నలు లబ్ది దారుల నుండి వ్యక్తమవుతున్నాయి. 200 యూనిట్ల పైన వాడుకునే విద్యుత్ కు మాత్రమే బిల్లు చెల్లించాలా లేక 200 యూనిట్లు దాటితే మొదటి యూనిట్ నుంచి మొత్తం కల్పి బిల్లు వేస్తారా అని దరఖాస్తు దారులు ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తులపై పలు సందేహాలు నెలకొన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల సందేహాలను నివృతి చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా ఈ గ్యారెంటీలపై స్పష్టత ఇచ్చి దరఖాస్తుల కొరతలేకుండ చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు.

# ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహెూత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున కవి అందెశ్రీ, తనతో పాటు భూదాన బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, నాగారం జడ్పిటిసి కడియం పరమేశ్వర్ శుక్రవారం దర్శించుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 29,66,832.

# బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయిశ్రీ పోచంపల్లి అర్బన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.సాయి శ్రీ అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రం లోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తొమ్మిదో నూతన శాఖను హయత్‌నగర్‌లో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. అనంతరం బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఖాతాదా రులకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందిస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ఒక్క శాఖతో ప్రారంభమై నేడు 9 శాఖలతో బ్యాంక్ అభివృద్ధి చెందిందని అన్నారు. అంతేకాక ప్రైవేట్ బ్యాంకులో ఎన్నో జాతీయ అవార్డులు పొందుతూ సాంకేతిక సేవలు అందిస్తూ పోచంపల్లి అర్బన్ బ్యాంక్ అగ్రగామిగా కొనసాగుతుందని తెలిపారు. కార్పొరేటు బ్యాంకుల కు దీటుగా బ్యాంకు సేవలందిస్తుందని అన్నారు. ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ చైర్మన్ మందాడి వెంకట్ రెడ్డి, గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్, డైరెక్టర్లు సీతా దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ,పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత ,పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, కర్నాటి పాండు, సీతా హరినాథ్, మేనేజర్ తూర్పు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చందేపల్లిలో అంగరంగ వైభవంగా

# శ్రీ సీతారామచంద్ర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 8:30 నుండి 12:30 వరకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, దీక్ష, కంకణధారణ, ఋత్విగ్వరణము, ధ్వజారోహణము వాస్తు నవగ్రహ అష్టదిక్పాలక, పంచ బ్రహ్మ సర్వోత భద్ర మండల స్థాపనలు అగ్ని ప్రతిష్ట హెూమాలు అష్టోత్తర శతకలశ పూజ, అభిషేకములు మంత్రపుష్పం మంగళహారతి తీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 గంటల నుండి ప్రదోషకాల పూజలు కుంకుమార్చన భగవాన్ నామ సంకీర్తన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భజన బృందం వారిచే నిర్వహించారు. గురువారం ఉదయం 6 గంటల 45 నిమిషాల నుండి అష్టదిక్పాలక బలిహరణ దిష్టి కుంభము ఉదయం 11 గంటల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణము, తలంబ్రాలు కన్నుల పండుగగా జరగగా భక్తులు కండల పండుగ వీక్షించారు. అనంతరం అన్నదాన మహా ప్రసాదము నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కోలాట ప్రదర్శనతో రథ ఊరేగింపును అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమం సీతారామచంద్రస్వామి ఆలయ ధర్మకర్తలు దీక్ష దంపతులు ఏనుగు సత్తిరెడ్డి వసంత ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అరుణ ఏనుగు శశికాంత్ రెడ్డి దివ్య లు ఈ దశమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిద్ధాంత కళా ప్రపోర్టన నీర్నేముల సత్యనారాయణ శాస్త్రి అర్చక బృందం దేవాలయ అర్చకులు పండిత్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కళ్యాణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు సుధగాని భారతమ్మ జయరాములు గౌడ్, సుదగాని మంజుల మల్లేష్ గౌడ్, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి 10,000 ఆర్థిక సాయం

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల దోరేపల్లి తరుణ్ రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలుసుకుని పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల దోరేపల్లి వెంకటేశ్వర్లు కొడుకు లిదోరేపల్లి తరుణ్ 4రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం బుర్రి మొగులయ్య ద్వారా తెలుసుకున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ, వివియస్ ప్రసాద్, వెంకన్న యాదవ్, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, సజ్జన్, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



# 6 గ్యారంటీలను అమలు చేయుటకు దరఖాస్తు స్వీకరణ





హాలియా, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలు అమలు పరచుటకు గాను లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు వార్డు నెంబర్స్ 3,4,5, 10,11, 12లలో వార్డు సభలను స్థానిక కౌన్సిలర్లతో వార్డు ఇన్చార్జీలు. నిర్వహించడం జరిగింది. ఇట్టి సభలలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించనైనది. 6 గ్యారెంటీల గురించి వివరించడం జరిగింది. తధానంతరం లబ్ధిదారులకు దరఖాస్తులను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, రాజా రమేష్ యాదవ్. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. 4 వ వార్డు కౌన్సిలర్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, వార్డు ఇన్చార్జి డిసిసి సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, 3వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాసులు, 10వ వార్డు కౌన్సిలర్ చింతల దీప్తి, 11వ వార్డు కౌన్సిలర్, వర్ర వెంకటరెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, ప్రజా పాలన కార్యక్రమం యొక్క టీం లీడర్లు, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్.పి.లు పుర ప్రజలు పాల్గొన్నారు.

# వాడివేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. శుక్రవారం ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమావేశ మందిరంలో ప్రారమైయింది, ఎజెండాలో అంశలవారిగా చర్చ జరుగుతున్న సమయంలో పంచాయతీ రాజ్ ఏఈ గాలయ్య సభలో మాట్లాడుతూన్న సమయంలో రామన్నపేట పట్టణ ఎంపిటిసి 2 ఎండి రెహన్ లేచి మీరు ఏప్రతిప్రదికన మండలంలోని పనులు ప్రారంభించారని, ప్రశ్నించారు, కనీసం, ఎంపిటిలకు సభ్యులకు సమాచారం లేకుండా, 7గురి ఎంపిటిసి సభ్యుల నిధులను, ఎంపిపి తన సోంతంగా నిర్ణయంతో పనులు పూర్తి చేశారని, ఎంపిటిసిలకు ఇంతవరకు నిధులు మంజూరు చేయాలేదని, ఎంపిటిసి సభ్యులు ఎండి రెహన్, బడుగు రమేష్,మాడూరి జ్యోతి సభలో అడిగారు, రామన్నపేట పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ నిర్మాణాలు లేకుండా తమకు సమాచారం ఇవ్వకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఏవిధంగా శంఖుస్థాపన చేశరని, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డిని, ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం ను ప్రశ్నించారు, గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని అభివృద్ధి పనులకు సంబంధించి సమాచారం, మంజూరు అయిన నిధులు తమకు సభలో చూపించాలని, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసి సభ్యులు, ఎండి రెహన్, బడుగు రమేష్,మాడూరి జ్యోతి రామచంద్రరావు పట్టుబట్టారు, అందుకు సభలో, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం మాట్లాడుతూ, సభ్యులు కోరిన విధంగా




తమకు పూర్తి రికార్డు లు చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దిరావత్ రాగ్యనాయక్ 22వ వర్ధంతి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా సెంటర్లో స్వర్గీయులు దిరావత్ రాగ్య నాయక్ 22వ వర్ధంతి హాలియా సెంటర్లో బంజారా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాబురావు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ హాలియా మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బిక్ష నాయక్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సక్రు నాయక్ రమావత్ రవి నాయక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ పాండు నాయక్ జాటావత్ రవి నాయక్ రమావత్ నరేష్ నాయక్ మేరావత్ ముని నాయక్ సపోవట్ శివ నాయక్ కొర్ర విజయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానించిన జర్నలిస్టులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశమును శుక్రవారం కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ దినపత్రిక విలేకరులు ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఏటెల్లి శ్రీనివాస్, కనతాల శశిధర్ రెడ్డి, మొహమ్మద్ ఇబ్రహీం, భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, మహమ్మద్ తాకియుద్దీన్, బోయపల్లి యాదయ్య, శివరాత్రి రమేష్, అప్పం చెన్నకేశవ్, మీర్జా హర్షద్ బేగ్, లవణం ఉపేందర్, కొండ మల్లేశం గౌడ్, మహమ్మద్ గౌస్, బత్తుల గణేష్ గౌడ్, జినుకల శ్రీనివాస్, ముత్యాల రమేష్, లవణం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ 6 గ్యారెంటీల పథకాలకు అనూహ్య స్పందన

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. శుక్రవారం మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఐతపాక జంగయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గ్రామపంచాయితీ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తోటే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో ఆకట్టుకుందని సర్పంచ్ జంగయ్య సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారె ంటీ పథకాలకు జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలు కంగారు పడవద్దని ఆయన ఈ సందర్భంగా సూచించారు. సంబంధిత పంచాయితీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి హేమలత, పంచాయితీ కార్యదర్శి నాగమణి, ఏఎన్ఎం సైమిన్, ఏఈఓ శ్రీలత పాల్గొన్నారు.

# పీడియస్ బియ్యం పట్టివేత



నాగారం, మేజర్‌న్యూస్ : బీబీనగర్ మండలం జంపల్లి గ్రామం, చందు నాయక్ తండాకు చెందిన దేవసోత్ శ్రీకాంత్ తండ్రి నర్సింహ అనే వ్యక్తి అదే తండాకు చెందిన రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న దేవసోత్ రెడ్యా ఆదేశానుసారం బొలెరో ట్రాలీ వెహికల్ తీసుకొని వర్ధమానుకోట గ్రామం వచ్చి గ్రామంలో కిరాయి ఇంటిలో నిలువ చేసినటువంటి సుమారు 33క్వింటాల రేషన్ బియ్యంను తన బండిలో వేసుకొని తిరిగి బీబీనగర్ వైపు వె ళ్తుండగా వర్ధమానుకోట గ్రామ శివారులో వెళ్లేసరికి ముందస్తు సమాచారం ప్రకారం నాగారం ఎస్ఐ సైదులు గౌడ్, సిబ్బంది గుండగాని ఎల్లయ్య, వీరు నాయక్ తో కలిసి వెళ్లి అక్రమంగా బియ్యం రవాణా చేయుచున బొలెరో వాహనం, రేషన్ బియ్యంను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగింది.

# రైతు బందును వెంటనే విడుదల చేయాలి

## సిపిఎం సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రైతు పెట్టుబడి సహాయం కోసం ప్రభుత్వం వెంటనే రైతు బందును రైతు అకౌంట్‌లో వెంటనే జమ చెయ్యాలని సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నాట్లు వేశారు కానీ ప్రభుత్వం రైతులకి సహాయం ఇప్పటి వరకు అందించలేదు అని, ఇప్పటికే నాట్లు ఎక్కువ పూర్తయ్యాయని రైతులు ఎరువులను తెచ్చుకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్ర రెడ్డి, ప్రసాదం విష్ణు, మధు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికలు ఎప్పుడొచ్చిన ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధం

## ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : లోకసభ ఎన్నికలు ఎప్పుడొచ్చిన ఎదుర్కొనేందుకు బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మాదగోని శ్రీనివాస్ గౌడ్ నల్లగొండలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 10 లోకసభ స్థానాలు, 30 శాతం ఓట్లే బిజెపి లక్ష్యం అని ఆయన అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగయ్యే పార్టీ అని, కాంగ్రెస్ అమలు చేయలేని హామీలను ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే తెలిపోయిందని డాక్టర్ లక్ష్మణ్ ఎద్దేవ చేశారు. అప్పులు లేకుండా సుభిక్ష పాలన అందించాలంటే అది కేవలం బిజేపికి డబుల్ ఇంజన్ సర్కారుకు మాత్రమే సాధ్యమని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు డాక్టర్ లక్ష్మణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, నివేదిత, బండారు ప్రసాద్, రామ్ చంద్రమ్, రాజశేఖర్ రెడ్డి, ముని కుమార్ పాల్గొన్నారు.



# టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

## ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించారు – టిఎస్ యూటీఎఫ్




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాలమానిని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏడేళ్ళుగా పదోన్నతులు, నాలుగు ఏళ్ళుగా బదిలీలు లేక తీవ్ర ఆవేదనకు గురైతున్నారని వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా విద్యారంగం మీద సరైన సమీక్ష జరగలేదు ఇప్పటికైనా కొత్త ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ప్రభుత్వ విద్యారంగ మరియు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, రాష్ట్రంలోని పిల్లలందరికీ నాణ్యమైన విద్యను ఉచితంగా అందరికీ సమానంగా అందించుటకై సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నర్సింహ్మా, నలపరాజు వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులు పగిళ్ళ సైదులు, అకాడమిక్ కన్వీనర్ పగిడిపాటి నర్సింహ్మా, వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు కె.రమణ– సంధ్య ఎన్.సైదులు, కొమర్రాజు సైదులు, ఆదిమల్ల శ్రీను, రవీందర్, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా: వేముల వీరేశం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దానని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పుర చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడతు శాసనసభ్యులుగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా చిట్యాల మున్సిపాలిటీ సమావేశానికి హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. చిట్యాల పట్టణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద మున్సిపల్ శాఖ ఉండడంతో ఆయనతోపాట జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దానని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలు జరుగుతున్న జాతీయ రహదారిపై త్వరలో ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. పట్టణంలో మురుగు కాలువల సమస్యలు లేకుండా ప్రయత్నం చేస్తామని అలాగే ఇందిరమ్మ ఇళ్లకు చిట్యాల పట్టణంలో రెండవ వార్డుకు,పట్టణము కానీ ప్రత్యేక శ్రద్ధ చూపించి అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. చిట్యాల భువనగిరి మధ్యన 4 లైన్ల రోడ్లకు మంత్రి కోమటిరెడ్డి సహకారంతో త్వరలో పనులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈనెల 10 తర్వాత మున్సిపాలిటీ సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల తీవ్రత బట్టి ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తామని అలాగే అభివృద్ధిలో మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని అన్నారు.దానికి తోడు డ్రై పోర్టు నిర్మాణానికి తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, లింగస్వామి, జడల పూలమ్మ,బెల్లి సత్తయ్య,పందిరి గీత,జిట్ట పద్మ, గోధుమ గడ్డ పద్మ,సిలువేరు మౌనిక, కో ఆప్షన్ మెంబర్స్ పాటి మాధవరెడ్డి, ఎండి జమురుద్దీన్, మున్సిపల్ మేనేజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన అంతటి పారిజాత నరసింహ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంకాల నరేష్ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం నరేష్ సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల మంకాల లింగయ్య,పాలసంగం డైరెక్టర్ మారగొని యాదయ్య, పటేల్, జనగాం సత్తయ్య,అంశల సత్యనారాయణ,కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్,కురాకుల సురేష్,అరూరి పాండు పాల్గొన్నారు.

# పేదల అండగా అభయహస్తం వేముల వీరేశం




చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారని, ప్రజల వద్దకే పాలన కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో నిర్వహించిన "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభయహస్తం పథకాలకు అర్హులైన అందరూ అప్లికేషన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా మీకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కృత నిశ్చయంతో ఉందని గత ప్రభుత్వ పాలకులు దాదాపు 6 లక్షల కోట్ల అప్పు చేశారని ఒక్కొక్కరి నెత్తి మీద రెండు మూడు లక్షల రూపాయలు అప్పు చేసిపోయారని అన్నారు. తెలంగాణ ప్రజలకి మేలు జరగాలని సోనియా గాంధీ కోరుకుంది.ఇచ్చిన తెలంగాణలో ఉద్యోగాలు రాలేదు పేదలకు ఇల్లు రాలేదు ఏమి మేలు జరగలేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురండి వీళ్ళందరికీ మేలు చేస్తానని సోనియా గాంధీ మాటిచ్చారని చెప్పిన మాట ప్రకారంగా రెండు పథకాలు అమలు చేశారు. రేపు ఇల్లు ఇస్తారు, గ్యాస్ ఇస్తారు మిగతా కార్యక్రమాలు అన్ని కూడా చేస్తామని దీనితోపాటు మన చదువుకున్న పిల్లలకు ఈ డిసెంబర్ నుంచి వచ్చే డిసెంబర్ సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేటువంటి ప్రక్రియ కూడా జరుగుతుందన్నారు.100 రోజుల్లోనే మిగతా నాలుగు గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కమీషనర్ మందడి రామ దుర్గారెడ్డి అభయహస్తం ప్రత్యేక అధికారి కాజా నజీమ్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ రాగ్య నాయక్, కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, జిట్టా చంద్రకాంత్, బొబ్బలి రామ్ రెడ్డి,ఎండి ఇబ్రహీం, చెరుకుపల్లి శ్రీశైలం,జంపాల వెంకన్న,గంటా శ్రీనివాస్ రెడ్డి,సల్ల రాజు,మిరియాల గణేష్, నవీన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మోటివేషనల్ స్పీకర్‌కు సత్కారం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రముఖ విద్యావేత్త, ఆంగ్ల సాహితీవేత్త, ప్రస్తుత మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల ఎస్‌ఓఈ అనంతారం ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న పి.వెంకటేశ్వర్ రెడ్డి ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతూ తాను పనిచేసే చోట తనదైన శైలిలో ముద్ర వేస్తూ, తన సహచరులకు మార్గదర్శకుడై, సాగుతున్న ఈసమయంలో, తన సేవలు కొద్దిమంది విద్యార్థులకు గాక తెలంగాణ మొత్తం చేరాలన్న తపనతో గొప్ప మోటివేషనల్ స్పీకర్ అయినటువంటి ఇంపాక్ట్ ఫౌండర్, చైర్మన్ గంప నాగేశ్వరరావు దగ్గర శిక్షణ పొంది, ట్రైనర్‌గా, స్పీకర్‌గా సర్టిఫైడ్ అయినటువంటి పి.వెంకటేశ్వర రెడ్డి ముందు ముందు ప్రతి విద్యార్థినీ తన మాటలతో మేలుకొలుపుతూ ,తన లక్ష్యం చేరే విధంగా కాన్ఫిడెన్స్ నింపుతూ, గమ్యంకై దారులు చూపుతూ, మంచి మోటివేషన్ స్పీకర్గా పేరు సంపాదించుకోవాలని, ఇంతింతై వటుదిన్తై అన్నట్లుగా ఎదగాలని సహచార బృందం తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము.

# దిర్శించర్ల గ్రామసభలో పాల్గొన్న ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయ హస్తం 6 గ్యారెంటీలో భాగంగా మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయితీ గ్రామ సభలో హుజూర్‌నగర్ ఆర్డిఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మండల ప్రత్యేక అధికారి జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి, పద్మ ప్రజల నుంచి ప్రజా పాలన పఅభయ హస్తం 6 గ్యారెంటీ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ రాపోలు నరసయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ మాధవి, తహశీల్దార్ సైదులు, ఎస్ఐ పరమేష్, మండల పంచాయితీ అధికారి విజయ కుమారి, విద్యుత్ శాఖ డి. ఈ.ఈ, ఏ.ఈ గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి విజయ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధారణ ఓర్వలేకనే చౌక బారు విమర్శలు

## కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః ప్రజలలో తనకున్న ఆదరణను ఓర్వలేకనే కొందరు చౌకబారు విమర్శలు చేస్తున్నారని నాగాయపల్లి ఎంపీటీసీ భర్త, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మపూర్ గ్రామంలో దళితులకు సంబంధించిన భూ సమస్యల్లోకి తనను అనవసరంగా లాగి తన పేరు పరువుకు నష్టం వాటిల్లే విధంగా కొందరు నాయకులు కావాలని తనపై బురదజల్లుతున్నారని ఆయనమండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



లక్ష్మపురం గ్రామానికి చెందిన మోత్కూపల్లి లలిత అనే మహిళ తమ భూములను, గ్రామ దళితుల భూములను కబ్జా చేసుకున్నాడని తనపై అభియోగం మోపుతూ సోషల్ మాధ్యమాల్లో వీడియోను పోస్ట్ చేస్తూ తనను అవమానానికి గురి చేశారని అన్నారు.

# జాతీయ నాయకుల ఆశయాలు సాధించాలి

## జాతీయ నాయకులవిగ్రహాలు ఏర్పాటు చేసిన వాసవి వనిత క్లబ్ అభినందనీయులు

## ఎమ్మెల్యే పద్మావతి





మునగాల, మేజర్‌న్యూస్ : జాతీయ నాయకుల ఆశయాలు సాధించాలని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మునగాల మండలపరిషత్ కార్యాలయం లో వాసవి, వనిత క్లబ్ ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు అంబేద్కర్,పొట్టి శ్రీరాములు, జవహర్‌లాల్ నెహ్రూ,మహత్మా గాంధీ విగ్రహాలను ఆమే ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయ నాయకుల త్యాగాలే మనం అనుభవించే సేఛ్చా స్మాతంత్ర్యలు అన్నారు. జాతీయ నాయకులవిగ్రహాలు ఏర్పాటు చేసిన వాసవి వనిత క్లబ్ అభినందనీయులు అన్నారు. ఈకార్యక్రమం లో ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ ప్రమీల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జెపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపిటీసీలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, కాసర కోటేశ్వరావు, జానకి రెడ్డి, ఈదారావు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసేందరుకు అభయ హస్తం ప్రజాపాలన గ్రామసభల ద్వారా ధకఖాస్తులను స్వీక రించడం జరుగుతుందని, అర్హులైన పేదలందికి కాంగ్రెస్‌ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అదికారి శ్రీదర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, జెడ్పీటీసీ ఎర్ర రణీలా యాదగిరి గ్రామ సర్పంచ్ బండారు మల్లయ్య, అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ మండల అద్యక్షులు సమరం రెడ్డి, నక్క శంకరమ్మ మల్లేష్, నోముల జనార్ధన్ యాద వ్, భూపతి అంజయ్య, చాడ సురేష్ రెడ్డి, వేముల గోపీనాద్, గౌని వెంకటయ్య , సాదురి శంకర్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, భూపతి వెంకన్న, బొడ్డు నగేష్, దేవేందర్, గుండె కిశోర్, శంకర్, వేమల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లిలో గుప్పు మొన్న గంజాయి ?

## నిఘా నేత్రాల అదుపులో గంజాయి ముఠా ?



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : గత మూడేళ్లుగా కొండమల్లేపల్లి పట్టణంలో గంజాయి ముఠా గుప్పుమంటున్న అధికారులు నీగా ఉంచడంలో కొంతమేర విఫలమయ్యారు అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక డ్రగ్స్ లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలన్న లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడంతో రాష్ట్రంలో డ్రగ్స్ పై నిగలో భాగంగా కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో నిఘా నేత్రాలు డ్రగ్స్, గంజాయి మూటల పై కన్నేయడంతో గత మూడు రోజులుగా గంజాయి ముఠా ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు, వారిని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం లేకపోలేదు. కొండమల్లేపల్లి మండలంలో ఇప్పటికే నిఘా నేత్రాల చేతుల్లో కొంత గంజాయి ప్యాకెట్లు పట్టుబడినట్లు, వాటిని విక్రయించే మూటను సైతం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు, ఇప్పటికే కొంతమందిని అదుపులోకి తీసుకొని గంజాయి ఉత్పత్తి ఎక్కడినుండి మొదలై ఎక్కడికి వెళుతుందో ఎక్కడ విక్రయాలు జరుగుతున్నాయో వాటి వివరాలు తెలుసుకోవడానికి పట్టుబడిన గంజాయి ముఠా సభ్యులను పోలీసులు వారి పద్ధతిలో విచారిస్తున్నట్లు ఇంకొక కొంతమందిని అదుపులోకి తీసుకోవలసిన వారు ఉన్నారు అన్నట్లుగా కూడా విశ్వాసనీయ సమాచారం. కొండమల్లేపల్లి పట్టణంలో కొన్ని పాన్ షాప్ దుకాణాలు సైతం ఈ గంజాయి సిగరెట్లు అమ్ముతున్నట్లు, నిషేధిత వస్తువులు గుట్కాలు సైతం అమ్ముతున్నట్లు సమాచారం లేకపోలేదు. ఈ నిఘా నేత్రాల అదుపులో ఉన్న మూట ఇకపై కొండమల్లేపల్లి పట్టణ డ్రగ్స్ ఫ్రీ పట్టణముగా మారడం అనడం ప్రశ్నార్థకమా ! లేక నిఘా నేత్రాలు గంజాయి కంట్రోల్లో విజయం సాధిస్తున్నాయి వేచి చూడక తప్పదు.

# ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ

## రెండవ రోజు గ్రామాలలో పర్యటించిన ఎమ్మార్వో శంషుద్దీన్

## కొత్త పథకం దేవుడేరుగు పాత పథకాలు ఉంటాయా పోతాయా

## అయోమయంలో వివిధ గ్రామాల ప్రజలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారంటీ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామపంచాయతీలో ప్రజల నుండి దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్. శంషాద్దీన్, ఆర్ఐ. యాదయ్య, సిబంది, పంచాయతి కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు సర్పంచ్, ఉపసర్పంచ్ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు. తాహిసిల్దార్ శంషుద్దీన్ మాట్లాడుతూ శుక్రవారం ప్రజా పాలనలో వివిధ గ్రామాలలో దరఖాస్తులు మల్లారెడ్డిపల్లిలో 381, తిరుమలపురం 88, మదనాపూర్ 155, తక్కలపల్లి 164 వచ్చాయని ఆయన అన్నారు. ఆయా గ్రామాలలో ప్రజా ప్రజాప్రతినిధులు, సెక్రటరీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టనంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల అయిలయ్య యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెం దర్ గౌడ్, వైస్ చైర్మన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్, కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీలలో భాగంగా (ప్రజాపాలన) అభయ హస్తం 6 గ్యారంటీలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 11గంట లకు యాదాద్రి పట్టణం లోనీ 10,6,4 వార్డులలో ప్రారంభించి ప్రజలనుండి దర్యాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, 10వార్డు కౌన్సిలర్ అవుల మమతసాయి యాదవ్, 8వార్డు కౌన్సిలర్ ముక్కర్లా మల్లేష్ యాదవ్, 6వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కటబత్తిని ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భారత్ గౌడ్, బందారపు బిక్షపతి గౌడ్, బబ్బురి శ్రీదర్ గౌడ్, మున్సిపల్ స్పెషల్ అఫిసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ములుగు శ్రీరాములు, కౌకుంట్ల భల్ రెడ్డి, పచ్చిమాట్ల మనోజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు విశేష స్పందన



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఆరు గ్యారంటీల అమలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనకు ఊరూరా విశేష స్పందన లభిస్తోంది. మండలకేంద్రంతో పాటు, జమీలాపేట్, బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం, చిన్నరావుల పల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు.డిసెంబర్ 28నుండి జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుండగా గ్రామ సభల్లో అర్జీలు సమర్పించేందుకు ప్రజలు ఉదయం నుంచే బారులు తీరారు. మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు,చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, తదితర వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు.ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,అధికారులు సందర్శించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి,ఎంపీఓ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,ఆశా వర్కుర్లు,అంగన్వాడి టీచర్లు, వీవీకేలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ రఫీనీ పరామర్శించిన టిజేయు జిల్లా అధ్యక్షులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు విలేఖరి మహమ్మద్ రఫీ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే తెలం గాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే రాక



వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని ఐదు గ్యారెంటీ పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు అదేవిధంగా సంబంధిత అధికారుల వద్ద అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలి. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. అంతే కాకుండా అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

## అయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న న్యూ భారత్ హోటల్ యజమాని బాస లక్ష్మణ్ గురుస్వామి ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అభిషేకం అనంతరం 18 మెట్ల పడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వామి కుమారుడు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు జగదీశ్వర చారి, ప్రవీణ్ శర్మ, ఆంజనేయులు, పోల అశోక్, తక్కలపల్లి జంగయ్య స్వామి, టిడిపి మండల నాయకులు ధోతి సంతోష్ స్వామి, కిరణ్, టిల్లు, శ్రవణ్, నాగయ్య చారి, శంకరాచారి, దిలీప్ చారి, పోల మణిదీప్, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు తదితరు ఉన్నారు. పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రజా పాలన దరఖాస్తుదారులకు అండగా రత్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్

## గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : మాధగొని రాజేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామంలో ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను గురువారం గ్రామంలో పంపిణీ చేయగా ఆ దరఖాస్తు ఫారాలు ఎలా నింపాలో తెలియక తికమక పడుతున్న వృద్ధులను చూసి చలించిపోయిన రత్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాధగొని రాజేష్ గౌడ్ శుక్రవారం ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను స్వయంగా నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ఆరు గ్యారెంటీల పథకాల దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలను ఆ ఫారంలో నింపి ఇవ్వడంలో చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పేద ప్రజలకు అందుబాటులో నా లక్ష్యం అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్

## మండలంలోని కచలాపురంలో ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కచలాపురం గ్రామంలో ఆరు గ్యారంటీల పథకం ప్రజాపాలనను కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు 6 గ్యారంటీల పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో 6 గ్యారంటీల పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. పేద ప్రజలకు దరఖాస్తు ఫారాలు నింపడంలో ఇబ్బంది కలిగితే అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. దరఖాస్తదారులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తు ఫారాలను నింపియాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్, డిప్యూటీ తహాసిల్దార్ నేలపట్ల నరేష్, గ్రామ సర్పంచ్ గురిజ అరుణ రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, వెటర్నరీ డాక్టర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి బి.అశోక్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# చట్టసభలో వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్



చండూరు, మేజర్‌న్యూస్ ః చట్టసభల్లో వికలాంగులు రాజకీయ రిజర్వేషన్ కల్పించడానికి ఓట్లతోనే గద్దెనెక్కి చలామణి అవుతున్న రాజకీయ పార్టీల భరతం పడతామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి. వికలాంగుల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్. చండూరు నుంచే చట్టసభల్లో వికలాంగులు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా వికలాంగుల ఓట్లతోని గద్దెనెక్కి చలామణి అవుతున రాజకీయ పార్టీల భరతం పడతామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మండల ముఖ్యయ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి పంచాయితీ నుంచి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావాలని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర నూతన డిజిపి నూతన ముఖ్యమంత్రి నేతృత్వంలో సమీక్ష నిర్వహించి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని రాష్ట్రంలో చేయూత పెన్షన్ పొందుతున్న ఇల్లు లేని నిరుపేద వికలాంగులందరికీ వివాహంతో సంబంధం లేకుండా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇద్దరు వికలాంగుల వివాహం చేసుకుంటే 15 లక్షల ప్రోత్సాహక బహుమతి, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని.రాష్ట్రంలో వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అన్ని ప్రతిపక్ష పార్టీలతో ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పోరాడి సాధించుకున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రెండు రోజుల పాటు వికలాంగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి పాలక ప్రతిపక్షాలు వికలాంగుల అభ్యున్నతికి దోహదపడాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర మహిళా నాయకురాలు నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడిపల్లి సుమతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, నూతన అధ్యక్షుడు మత్స్యగిరి, సంఘం నూతన జిల్లా వర్కింగ్ కమిటి అధ్యక్షులు బొమ్మకంటి సైదులు, ముదిరాజ్ సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు, మండల ఉపాధ్యక్షుడు వంటేపాక ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

## డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డి ఎం డబ్ల్యూ ఓ జగదీశ్వర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తిమ్మాపురం, జైరాంగుడి తండ, మోదిన్ పురం, పిల్లల జగ్గుతండ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్షి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత



పథకాలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు అభయ హస్తం పథకాలు ఒక వరంలా మారాయని అన్నారు. కుటుంబ వివరాలు ఒకే దరఖాస్తులో నమోదు చేసి అందజేయాలన్నారు. అనివార్య కారణాలవల్ల అందజేయకపోతే గ్రామ పంచాయితీలలో ఇచ్చి తప్పక రసీదు తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్రజా పాలనో సీఎం ప్రతిజ్ఞ సందేశం పత్రం గ్రమసభ సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి,సర్పంచులు హాలవత్ సుశీల పంతులు, నంద్యాల జనార్ధన్ రెడ్డి, ధరవత్ ఉపేంద్ర వీరన్న, మానస జైరాం, ఎంపీటీసీ నుకల రేణుక రమేష్ రెడ్డి, ఎంపీఓ టి గోపి, ఏపీఓ ఇరుగు నాగయ్య, మండల వ్యవసాయ అధికారి ఆశ కుమారి, డిప్యూటి తహసిల్దార్ ఝాన్సీ, కరెంట్ ఏ ఈ మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజలకు చేరువయ్యేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినటువంటి ప్రజాపాలన కార్యక్రమంలో మండలంలో అర్హులైన వారందరికీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల విజ్ఞప్తులను స్వీకచించేందుకు గ్రామాల్లో ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అదేవిధంగా ప్రజాపాలన యొక్క దరఖాస్తు ఫారములు కౌంటర్ వద్ద ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః శుక్రవారం ప్రజా పాలన రెండోరోజు సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీలో 11వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ప్రభుత్వం మనది ఎవరికి కూడా ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయం పాటిస్తూ దరఖాస్తులను స్వీకరించాలన్నారు. 6 తారీఖు వరకు ప్రజలందరూ కూడా దరఖాస్తులను అధికారులకు సమర్పించుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో ప్రతి మున్సిపాలిటీలలో పట్టణాలలో గ్రామపంచాయితీలో ప్రజా ప్రతినిధులు అధికారులచే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టింది. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అభయ హస్తం గ్యారెంటీ పథకాలను మహాలక్ష్మి పథకం కింద 2500, వంటగ్యాస్ సిలిండర్ 500, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఐదు లక్షలు, రైతు భరోసా పథకం కింద ఏడాదికి 15000 గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితం చేయూత పథకం ద్వారా వృద్ధాప్య పింఛన్లు 4000 వికలాంగులకు 6000 రూపాయలు అర్హులందరికి అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, వెంకటేశ్వర్లు, యూనిస్, రాంసింగ్, అమర్ పాల్గొన్నారు.

# పశ్య వెంకటరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః పశ్య వెంకటరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇటీవల మరణించిన సిపిఐ హుజూర్‌నగర్ పట్టణ నాయకులు పశ్య వెంకటరెడ్డి



కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమూనిస్టు పార్టీ అనేది ఒక స్వచ్ఛంద రాజకీయ సేవా సంస్థ అని చివరి శ్వాస వరకు కమ్యూనిస్తు పార్టీలో పనిచేయడం గొప్పవరమని కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందవని అయినప్పటికి అంకిత భావంతో ప్రజా క్షేమాన్ని కోరుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేర్చేందుకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుడా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కమ్యూనిస్టు కార్యకర్తలు వారదిలా పని చేస్తారని, అలాంటి కమ్యూనిస్టు పార్టీలో చివరి శ్వాస వరకు జీవించిన పశ్య వెంకటరెడ్డి ధన్యజీవి అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుజయ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, లక్ష్మి, పశ్య పిచ్చమ్మ పాల్గొన్నారు.

# పొనుగోడులో ప్రజాపాలనకు అద్భుత స్పందన



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో అద్భుతంగా పండగ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, స్పెషల్ ఆఫీసర్స్, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# యస్‌బిఐ బ్యాంక్ పార్కింగ్ గేటుకు తాళాలు వాహనదారులకు ఇబ్బందులు

## పార్కింగ్ స్థలం ఉన్న మెయిన్ గేటుకు నిరంతరం తాళాలు







హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హుజూర్ నగర్ బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచికి వచ్చే వినియోగదారులు తమ వాహనాలను ఎదురుగా ఉన్న మున్సిపల్ రోడ్డుపై పార్కింగ్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. బ్రాంచికి వచ్చే వినియోగదారుల కోసం ఇటీవల పార్కింగ్ ఏర్పాటు చేశారు. అప్పటి నుండి మెయిన్ గేటుకు తాళం వేయటం మొదలు పెట్టారు. దీంతో బ్రాంచికి వచ్చే వినియోగదారులందరూ ఎదురుగా ఉన్న మున్సిపల్ రోడ్డుపైనే వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపి వేస్తున్నారు. గతంలో ఈ రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఆర్అండ్ బి స్థలం పక్కన ఉన్న చిరు వ్యాపారులను తొలగించి వెడల్పుగా సీసీ రోడ్డు నిర్మించారు. బ్రాంచి అంత పెద్ద పార్కిగ్ స్థలం ఉన్న ఈ సిసిని బ్యాంక్ వినియోగదారులు వాడుకుంటున్నారని దీంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ ఆవరణలో ద్విచక్ర వాహనాలన్నింటిని వరుస క్రమంలో నిలుపుదల చేస్తే వాహనాల రాకపోకలకు సులభతరం అవుతుందని బ్యాంకు నిర్వాహకులు వెంటనే తమ ఆవరణలోనే వాహనాలను పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తునారు. పైగా గేటు ఎదురుగా పార్కింగ్ చేయకూడదని ఫ్లెక్సీ పెట్టడం కొసమెరుపు.

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల పై చర్చలు జరిగిన అనంతరం, ప్రజాప్రతినిధులు, అధికారులు, విప్ బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తామని, పెండింగ్ పనులతో పాటు కొత్త పనులకు కూడా నిధులు మంజూరు చేయిస్థాన్నారు. 2006 నుండి 13 వరకు సర్పంచులకు గౌరవం ఉండేదని, 2014 తర్వాత సర్పంచులకు మర్యాద లేకుండా పోయిందన్నారు. గతంలో ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇకపై జరగవన్నారు. పార్టీకలతీతంగా ప్రజాపాలన సాగుతుందని, ఆరు గ్యారంటీలు గడపగడపకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలనలో ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్యారంటీలను ఇంప్లిమెంట్ చేస్తే భవిష్యత్తు బాగుంటదని, గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయబోమన్నారు. ముందుగా ఎంపీటీసీ విజయ వీరయ్య ఎమ్మెల్యేకు వినతి పత్రం మల్లాపురం గ్రామంలో యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి రోడ్డు మల్లాపురంనకు వచ్చే బైపాస్ రోడ్డుకు రోడ్డు ప్రమాదములు జరగకుండా మూడు సర్కిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం ఇచ్చిన ఎంపీటీసీ విజయ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గతాన్ని మరిచి నేటి నుండి నూతన పరిపాలన నిర్వహించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : గతాన్ని మరిచి పోయి నేటి నుండి నూతన పరిపాలనను అందించాలని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. శుక్రవారం, ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో కొద్దిమంది ఎంపీటీసీలు గత ప్రభుత్వ పాలనలో చేసినటువంటి పనులకు సంబంధించి అవినీతి జరిగిందని ఆరోపణలు చేసి సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పరిపాలన ఇష్టానుసారంగా జరిగిందని, ఎంపీటీసీ సభ్యులు ఆరోపిస్తున్న అవినీతిపై ఇప్పుడు సభలో వాదోపవాదాలు చేసుకోకుండా అప్పుడు చేపట్టి పనులపై ఉన్నటువంటి తీర్మానాలపై ఎంక్వయిరీ చేయించి ఎవరు అవినీతి చేశారని. అనేదానిపై ఆరోపణలు లేదా నిందలు వేయాలని ఊరికనే ఒకరిపై ఒకరు దురుసుగా మాట్లాడుకోవద్దని, ఎంక్వయిరీకి సంబంధించి సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేసి జిల్లా స్థాయికి పంపించి ఒక స్పెషల్ ఆఫీసర్ తో ఎంక్వయిరీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గతం గతహా నూతన పాలనకి శ్రీకారం చుట్టాలని ఈ పరిపాలనకి ప్రజాప్రతినిధులు అధికారులందరూ సహకరించి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇకనుండి చేయబోయే పాల పాలనలో అభివృద్ధి పనులకు సంబంధించి పక్క ప్రణాళికతోనే ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులు అవి అభివృద్ధి పనులైనా సరే చేయకుండా ఆగిన ఉపయోగపడే విధంగా చూడాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భువనగిరి నుండి చిట్యాల రోడ్డుకు నాలుగు లైన్ల ఏర్పాటుకు పూర్తిగా ఆమోదం లభించిందని త్వరలోనే పనులు ప్రారంభస్తామని, మండలం అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకపోతననీ, ఆయన హామీ ఇచ్చారు. రామన్నపేట నుపాత నియోజకవర్గ పునరుద్ధరణకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు స్వతంత్రం ఇస్తూ పనులు ముందుకు సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపీఓ అంజిరెడ్డి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఉద్యమకారులను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారుల ఫోరం

## ఉద్యమకారుడు సంఘిశెట్టి క్రిస్టఫర్





వలిగొండ, మేజర్‌న్యూస్ : శుక్రవారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు. డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఉద్యమకారులను అమరుల కుటుంబాలను గుర్తించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీతో సహా అన్ని ఉమ్మడి జిల్లాల కమిటీ చైర్మన్లు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హొదాలో ఉన్నప్పుడే. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో కలవడం ఉద్యమకారుల సమస్యలపై విన్నవించడం జరిగిందని వెంటనే స్పందించిన ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే ఉద్యమకారులను అమరుల కుటుంబాలను గుర్తిస్తామని చెప్పడం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో నాలుగవది ఉద్యమకారులు అమరులు ఆప్షన్ ఇచ్చి గుర్తించినందుకు అభినందిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఇంటి స్థలంతో పాటు పెన్షన్, మిగతా రాయితీలు కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వచ్చే జూన్ రెండవ తారీకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులను ఘనంగా సన్మానించి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కళ్లెం లక్ష్మారెడ్డి, శీలం స్వామి, బత్తిని రవీందర్, జోగు అంజయ్య, బొడిగె సుదర్శన్, ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన నరసింహ





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తెలంగాణ కూరగాయల మార్కెట్ యజమాని గొలుసుల నరసింహ శాంతి దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహిమలు చాలా పవిత్రమైనదని అంతేకాకుండా అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు నియమ నిష్ఠతో స్వామివారిని పూజిస్తారని 41 రోజు స్వాములు తమ యొక్క దీక్షను పూర్తిచేసుకుని స్వామివారి సన్నిధికి చేరుకొని అయ్యప్ప మాల విరమిస్తారని ఈ 41 రోజుల్లో అయ్యప్ప స్వామి భక్తి భజనలతో స్వామివారి కొలుస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గంగాపురం రాములు గురుస్వామి ఎల్లంకి మురళి గురుస్వామి నరసింహ, గురుస్వామి నాగభూషణం గురుస్వామి, ఎర్రబోళ్ల జంగయ్య గురుస్వామి దాసోజు వెంకటేశం గురు స్వామి కుంభం మహేష్ స్వామి నరేష్ స్వామి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

## అన్నదాన దాతలకు సన్మానం





కొండముల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు గజ్జి రాధిక లింగయ్య యాదవ్, సరిత సురేందర్ రెడ్డి తమ సొంత ఖర్చులతో నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు పట్టణంలోని సహకరించిన దాతలకు గురు స్వామి ప్రభాకర్ రెడ్డి స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు నెలల నుండి అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు ఎంతో మంది స్వాములు ముం దుకొచ్చి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుటకు దాతలుగా నిలిచి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చేసిన అన్నదాన కార్యక్రమంలో దాతలుగా ఉన్నవారికి వారి దంపతులను శాలువాలతో గురుస్వాములు ప్రత్యేక సన్మానం జరిపారు. దేనికి ముందు అయ్యప్ప దేవాలయంలో దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వామివారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో బొడిగె సాంబశివ గౌడ్ గురు స్వామి, శంకర్ స్వామి, పాండు స్వామి, గణేష్ స్వామి, నగేష్ స్వామి, లింగం స్వామి తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో 774 దరఖాస్తుల స్వీకరణ

## ఎంపీడీవో బాలరాజు రెడ్డి

కొండముల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం చెన్నారం, గన్యా నాయక్ తండ, కొత్త బాయి, రమావత్ తండా, వర్ధమాన్ గూడెం గ్రామ పంచాయతీలలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో బాలరాజు రెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 1019 నివాస గృహాలకు దరఖాస్తులు అందించగా వారి నుండి 774 దరఖాస్తులు స్వీకరణ చేసినట్లు తెలిపారు.

